మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

అంతా..రామమయం..

అమ్మవారి మెడలో వేసే తాళి చూయిస్తున్న ఆలయ అర్చకులు

- కమనీయం రాములోరి కళ్యాణం...
- కన్నుల పండువగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం
- పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు
- ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు
- వేలాదిగా తరలివచ్చిన భక్తులు

కళ్యాణోత్సవంలో భక్తులు

వంగూరు, మార్చి 27, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలోనే రెండో అపరభద్రాదిగా పేరొందిన చారకొండ మండలం శిర్సనగండ్ల గుట్టపై అశేష జనవాహిని మధ్య రాములోరి కళ్యాణ మహోత్సవ వేడుకలు అత్యంత శోభయమానంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల మధ్య మంగళ వాయిద్యాలతో అంగరంగా వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం కన్నుల పండువ గా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు పట్టువస్త్రాలు, తలంబ్రాలు అధికార లాంఛనాలతో సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీసీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు, నాగర్‌కర్నూల్ జిల్లా జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు హాజరై కళ్యాణోత్సవంలో పాల్గొన్నారు. సీతారాముల మూల విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి జిలకర, బెల్లం పెట్టి ముత్యాల తలంబ్రాలు భక్తులు తిలకిస్తుండగా పోసి శ్రీ పరభావా నామ సంవత్సర ఉత్తరాయ వసంత రుతువు చైత్రమాస శుక్లపక్ష నవమి పుష్య నక్షత్రం ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు శిర్సనగండ్ల గుట్టపై శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని అధికార లాంఛనాలతో అంగరంగా వైభవంగా జరిపించారు. కళ్యాణోత్సవానికి విచ్చేసిన అతిథులకు ఆలయ అర్చకులు, చైర్మన్ రామశర్మ ఆధ్వర్యంలో పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

ఆలయాలాభవృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మరో భద్రాద్రి క్షేతంగా అభివృద్ధి చేస్తాం...

- మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు తెలిపారు. శిర్సనగండ్ల శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయాభివృద్ధి కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు ను రూ.5కోట్లు మంజూరు చేయాలని కోరగా తక్షణమే రూ.2కోట్లు మంజూరు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసినట్లు మంత్రి వర్యులు సూచించారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఉన్న శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని మరో భద్రాద్రి క్షేతంగా అభివృద్ధి పర్చేందుకు కృషి చేస్తానని మంత్రి వివరించారు. రామాయణం మనకు ఎన్నో జీవిత పాఠాలను నేర్పిస్తుందని, ముఖ్యంగా కుటుంబ బాంధవ్యాల గురించి వర్ణిస్తుందని అన్నారు. మంచికి, చెడుకు మధ్య తారతమ్యాన్ని.. చెడు చేసిన వాళ్లను క్షమించగలిగే గుణాన్ని మనకు నేర్పిస్తుందిని పేర్కొన్నారు. ప్రస్తుతం సమాజంలో ఎన్నో ఆఘాయిత్యాలను చూస్తున్నామని, ఇలాంటి ఘటనలు చోటు చేసుకోవడానికి ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, భార్యాభర్తల మధ్య సంబంధాలు సరిగ్గా లేక పోవడం, ఇంట్లో మంచి మాటలు చెప్పే పెద్దలు లేకపోవడం, భార్యా భర్తల మధ్య అర్థం చేసుకునే స్వభావం లేకపోవడం ప్రధాన కారణాలని వివరించారు. సీతారాముల బాంధవ్యం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందిని చెప్పుకొచ్చారు. తండ్రి మాట జవదాటని శ్రీరాముడు, అంతే కాకుండా తమ జీవితంలో ఎన్ని కష్టాలు వచ్చినా ఒకరిని ఒకరు విడవలేని సీతారామ చంద్రులు అందరికీ ఆదర్శంగా నిలిచారని అన్నారు.

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి ప్రత్యేక ఏర్పాట్లు

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు శిర్సనగండ్ల గుట్టకు విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కళ్యాణ మండపం చలువ పందిళ్లు, ప్రత్యేక ఎల్ఈడీలను ఏర్పాటు చేశారు. భక్తులకు దాహార్తిని తీర్చేందుకు తాగునీటి సౌకర్యం కల్పించారు. వైద్య సిబ్బంది క్యాంప్‌ను ఏర్పాటు చేసి మందులను ఏర్పాటు చేశారు. దాతలు, ఆలయ సిబ్బంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులను ఎండ తాకిడి నుంచి కాపాడేందుకు మజ్జిగా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆర్టీసీ సిబ్బంది భక్తులకు ఇబ్బందులు కలుగకుండా గుట్ట వద్దకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వెంకట్‌గౌడ్, చారకొండ మాజీ సర్పంచ్ విజేయందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాల్‌రాం, నాయకులు జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను అప్రమత్తం చేసిన పోలీసులు...

శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తుండగా భక్తులు కళ్యాణోత్సవం తిలకిస్తుండగా చేతివాటం ప్రదర్శించే వారుంటారని గుర్తిస్తూ కళ్యాణోత్సవం తిలకిస్తున్న భక్తులను అప్రమత్తం చేశారు. దొంగలు ఉన్నారు జాగ్రత్త అంటూ ఎప్పటికప్పుడు భక్తులను అప్రమత్తం చేస్తూ భక్తుల అభరణాలను కొల్లగొట్టకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ రఘువీర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు కళ్యాణ ప్రాంగణమంతా సీసీ కెమెరాలతో అమర్చి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు చేపట్టారు.

పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు

మంత్రి జూపల్లి కృష్ణారావును సన్మానిస్తున్న దృశ్యం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు

శ్రీరాముడు న్యాయధర్మాల పరిరక్షకుడు

ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే తదితరులు

మహబూబ్‌నగర్‌బ్యూరో, మార్చి 27 ప్రభాతవార్త : శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగరంలోని సద్దలగుండులో నిర్వహించిన శ్రీరామ నవమి వేడుకల్లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీరాముడు న్యాయం, ధర్మం కోసం జీవించిన మహనుభావుడని పేర్కొన్నారు. లోకక్షేమం కోసం దుష్ట సంహారం చేసి, సత్యధర్మాలను స్థాపించిన ఆదర్శ నాయకుడిగా నిలిచారని కొనియాడారు. ప్రతి వ్యక్తి శ్రీరాముడి సద్గుణాలను తమ జీవితాల్లో అలవరుచుకుంటే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం పెరుగుతాయని అన్నారు. ధర్మమార్గంలో నడవడం ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. శ్రీ సీతారాముల వారి సంపూర్ణ అనుగ్రహం మనందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

శ్రీనివాస కాలనీలో.. శ్రీ సీతారాములు భారతీయ సంస్కృతికి ప్రతీకలైన ఆదర్శ దంపతులని ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, నగరంలోని శ్రీనివాస కాలనీలో వెలసిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీరామ నవమి ఉత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, 57 వ డివిజన్ కార్పొరేటర్ ఎం. ప్రవీణ్ కుమార్, 21వ డివిజన్ కార్పొరేటర్ గుండా సంతోష్ కుమార్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ స్వప్న లక్ష్మణ్ యాదవ్ ,సాయిలు యాదవ్, భాను, సతీష్ పాల్గొన్నారు.

శ్రీరాముడి కళ్యాణ మండపంలో

హిజ్రాల పెళ్లి వేడుకలు

వంగూరు, మార్చి 27 ప్రభాతవార్త: శిరసనగండ్ల సీతారామచంద్రస్వామి గుట్టపై శుక్రవారం సీతారాముల కళ్యాణం నిర్వహిస్తుండగా మరో పక్క కళ్యాణాన్ని తిలకిస్తున్న భక్త సందోహ మధ్య హిజ్రాలు పెళ్లి వేడుకలను నిర్వహించి రెండు జంటలు వివాహం చేసుకున్నారు. సీతారాముల కళ్యాణం తిలకిస్తూనే భక్తులు హిజ్రాల పెళ్లి తంతును ఆసక్తిగా తిలకించారు.

హిజ్రాలు పెళ్ళి చేసుకుంటున్న దృశ్యం

వేడి గంజిలో పడి మూడేళ్ళ చిన్నారి మృతి

చిన్నారి నందిని (ఫైల్)

కృష్ణ,మార్చి 27, ప్రభాతవార్త : వేడి గంజిలో పడి మూడేళ్ళ చిన్నారి మృతి చెందిన ఘటన కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలో చోటు చేసుకుంది. గుడేబల్లూర్ గ్రామానికి చెందిన బొల్ల సుధాబాయి (25) భర్త నర్సిములు, వీరిది వ్యవసాయ కుటుంబం వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక బాబు అందులో చిన్న కుమార్తె నందిని(3) ఇంటి ముందు ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు వేడి గంజిలో పడింది. వెంటనే పీహెచ్‌సి ఆసుపత్రికి తరలించగా ఫలితం లేకపోగా, అనంతరం మెరుగైన వైద్యం కోసం రాయచూరులో రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ చిన్నారి శుక్రవారం ఉదయం 11గంటల సమయంలో మృతిచెందిందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటన పూర్తిగా ప్రమాదవశాత్తు జరిగినదిగా కుటుంబసభ్యులు పేర్కొన్నారు. ఎటువంటి అనుమానాస్పద పరిస్థితులు లేవని తెలిపారు. ఈమేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉద్యోగాల భర్తీకై పోరు దీక్ష...

హామీల అమలుకై "పోరు దీక్ష పోస్టర్" ఆవిష్కరణ

పోరు దీక్ష పోస్టర్ ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం

గద్వాల మార్చి 27,ప్రభాతవార్త : మార్చి 30న గద్వాలలోని పాతబస్టాండ్ వైయస్సార్ చౌక్‌లో బీఆర్ఎస్వి ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగుల,విద్యార్థుల పోరుదీక్ష విజయవంతం చేయాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంనకుసంబంధించి బీఆర్ఎస్వి‌జిల్లా కోఆర్డినేటర్ కురువపల్లయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోరుదీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు, రెండులక్షల ఉద్యోగాలు భర్తీ, విద్యా రంగానికి బడ్జెట్ కేటాయిస్తాం అని, ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యాభరోసాకార్డు, గురుకులాలలో మౌలిక సదుపాయాలు కల్పించలేదన్నారు. ఎస్సి,ఎస్టి విద్యార్థులు 10వ తరగతి పాస్ అయితే 10వేలు, ఇంటర్‌కు 15వేలు, డిగ్రీకి 25వేలు, పిజికి లక్ష, పిహెచ్డికి 5లక్షలు ఇస్తా అన్న మాటలు పచ్చి అబద్దాల అని ప్రశ్నించారు. 6గ్యారంటీలకు పంగనామాలు పెట్టి రేవంత్ సర్కార్ నయవంచన చేసిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు పోరాడుతూనే ఉంటాం అని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ విక్రమ్, మాజీ సింగల్ విండో చైర్మన్ మోహన్ రెడ్డి,మాజీమున్సిపల్ వైస్ చైర్మన్ శేఖర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకట రామయ్య శెట్టి, మైనారిటీ నాయకులు , విద్యార్థి విభాగం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సలేశ్వరం యాత్రలో భక్తులు, అండగా పోలీసు అధికారులు

సలేశ్వరం సాహస యాత్ర



చుట్టూ దట్టమైన అడవులు.. కనుచూపుమేరా కొండ చర్యలు.. దారేలేని ప్రయాణం.. నడకే శరణ్యం.. దారి పొడవునా వన్యప్రాణుల కనువిందు.. పక్షుల కిలకిల రాగాలు.. పచ్చని ప్రకృతి వెంట సాగే యాత్ర.. కొన్ని గంటలపాటు సాహసోపేతంగా సాగే జర్నీ తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా పేరుపొందిన సలేశ్వరం జాతర ఉత్సవాలకు వేళయింది. మూడు రోజులపాటు జరిగే సాహస యాత్రకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తున్నది.

ఏప్రిల్ 1 నుంచి 3 వరకు జాతర

కాలినడకన కొండలు గుట్టల్లో ప్రయాణం

తెలంగాణ అమర్నాథ్‌గా యాత్రకు పేరు

లక్షలాదిగా తరలిరానున్న భక్తులు

ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి27, ప్రభాతవార్త : తెలంగాణ అంటేనే సంస్కృతి సంప్రదాయాల కలయిక అనేక జాతరలు, పండగలకు ఎంతో విశిష్టత ఉంది.ఇక రాష్ట్రంలో సలేశ్వరం జాతరకు ఎంతో పేరుంది. తెలంగాణ అమర్‌నాథ్ యాత్రగా పిలుచుకునే ఈ జాతరకు ఏటా లక్షలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. కాలినడకన నల్లమల అడవిలో ప్రయాణించి కొండల్లో కోనల్లో దాగిన ఆ శివయ్య చెంతకు చేరుకుని పూజలు నిర్వహిస్తారు. ఈ ఏడాది చైత్ర శుద్ధ పౌర్ణమి సందర్భంగా ఏప్రిల్ 1 నుండి 3 వరకు సలేశ్వరం జాతర జరగనుంది. దట్టమైన నల్లమల అడవుల్లో.. ప్రకృతి ఒడిలో సాగే అద్భుత సాహస యాత్రగా పిలుస్తుంటారు.

ఎలా వెళ్ళాలి..

నాగర్‌కర్నూల్ జిల్లా, లింగాల మండలంలోని నల్లమల అభయారణ్యంలో సలేశ్వరం ఉన్నది. ఏటా ఉగాదిపండగ తర్వాత వచ్చే చైత్ర పౌర్ణమి సందర్భంగా ఒక్కసారి మాత్రమే ఈ అటవీ మార్గాన్ని భక్తుల కోసం తెరుస్తారు. ఇక నల్లమల అడవిలో దాగిన ఈ ఆలయాన్ని చేరుకోవాలంటే బస్సు మార్గం తప్ప వేరే దారి లేదు.

హైదరాబాద్ నుంచి..

హైదరాబాద్ నుంచి వెళ్లే భక్తులు ఎంజీబీఎస్ నుంచి శ్రీశైలం వెళ్లే బస్సు ఎక్కి మన్ననూర్ వద్ద దిగాలి. అక్కడి నుంచి ఆర్టీసీ బస్సుల్లో సలేశ్వరం బేస్ క్యాంప్(రాంపూర్ పెంట) వరకు ప్రయాణించవచ్చు.ఇక్కడి నుంచి సలేశ్వరం యాత్ర స్టార్ట్ అవుతుంది. దాదాపు 4 కిలోమీటర్ల పాటు దట్టమైన అడవిలోని కొండలు, లోయలు దాటుకుంటూ కాలినడకన ఆలయానికి చేరుకోవాలి.

రాత్రి ప్రయాణం నిషేధం..

రాత్రిళ్లు అటవీ మార్గంలో ప్రయాణం చేసేందుకు భక్తులకు అనుమతి లేదు. ఇక ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు మాత్రమే అడవిలోకి అనుమతి ఉంటుంది.ప్రయాణం మొత్తం దట్టమైన అడవిలో ఉంటుంది. కాబట్టి ఆహారం ఎక్కువగా లభించదు. అందువల్ల భక్తులు తమవెంట వాటర్, డ్రై ఫ్రూట్స్ లాంటి తీసుకెళ్లడం ఉత్తమం. అలాగే కాలినడకన ప్రయాణం కాబట్టి శరీరానికి వదులుగా ఉండే దుస్తులు ధరించడం.. గ్రిప్ ఉన్న షూస్ ధరించడం ఉత్తమం.

ప్రత్యేక బస్సులు..

ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న సలేశ్వరం జాతరకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. అచ్చంపేట, నాగర్‌కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్ డిపోల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉండనున్నాయి. పర్హాబాద్ నుంచి పుల్లయపల్లి చెంచు పెంటల మీదుగా సుమారు 30 కిలోమీటర్లు బస్సులు, ప్రయివేటు వాహనాల్లో ప్రయాణించొచ్చు.

ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్ నిషేధం :

సలేశ్వరం జాతర ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నుంచి మూడు వరకు నిర్వహించడం జరుగుతుంది. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 7:00 వరకు యాత్రికులకు అనుమతి ఉంటుంది. ప్లాస్టిక్ కవర్లు బాటిల్స్ పూర్తి నిషేధం. చిన్నపిల్లలు, వృద్ధులు బాలింతలు యాత్రకు వస్తే ఇబ్బందులు ఏర్పడతాయి. ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా దర్శనం చేసుకుని తిరిగి క్షేమంగా వెళ్లాలి. వాహనాలు ఒకటి వెనుక ఒకటి వెళ్లాలి. ఓవర్‌టేక్ చెయ్యొద్దు.

డీఎఫ్ఓ రేవంత్ చందర్

ఏటా ముత్యాల తలంబ్రాలు...

సింగిరెడ్డి నిరంజన్ రెడ్డితో కలసి రామాలయంలో కళ్యాణోత్సవంలో పాల్గొన్న వాకిటి శ్రీధర్, రమేష్ చంద్ర

ముత్యాల తలంబ్రాలు అందజేస్తున్న వాకిటి శ్రీధర్, రమేష్ చంద్ర

హాజరైన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి,మార్చి27,ప్రభాతవార్త : శ్రీరామానవమి హిందువులకు అత్యంత ప్రత్యేకమైన పండుగ అట్టి సీతారాముల కళ్యాణం కోసం పలు ఆలయాలలో గత పన్నెండు ఏండ్లుగా ముత్యాల తలంబ్రాలు అనవాయితీగా సమర్పించి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కలకొండ రమేష్ చంద్ర పలువురి మన్ననలు పొందుతున్నారు. పట్టణములో రామాలయం కళ్యాణోత్సవంలో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డితో కలసి ముత్యాల తలంబ్రాలు అందించారు. ఈసందర్భంగా వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీరామ నవమి దేశ ప్రజలలో ఐక్యత,ధర్మబలం నింపాలని అదేవిధంగా ప్రతి పౌరుడు సుఖశాంతులోపాలతో ఉండేవిధంగా స్వామి వారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. వాకిటి శ్రీధర్, కె.రమేష్ చంద్ర శ్రీ రామ నవమి సందర్భంగా పట్టణములో వెంకటేశ్వర దేవాల యం,రామాలయం, బాలాంజనేయ స్వామి ఆలయం,కన్యకాపరమేశ్వరి ఆలయం, పీర్లగుట్ట, మర్రికుంట,టీచర్స్ కాలనీ,గ్రామాలు కం భాలపురం,జగత్ పల్లి,అచ్యుతాపురం,రాజానగరం, గోశాలలో ముత్యాల తలంబ్రాలు సమర్పించి స్వామి వారి ఆశీస్సులు అందుకు న్నారు. ఆహ్వానితులు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి వాకిటి శ్రీధర్, కలకొండ.రమేష్ చంద్ర ను సన్మానించారు. కార్యక్రమంలో గురునాథం నీలస్వామి, ఎర్ర శ్రీనివాస్, బడా అరుణ్ యాదవ్,ఉంగ్లం తిరుమల్ ,పంపు శ్రీను, కిషోర్, బాలీశ్వరయ్య, విశ్వనాథం పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

నారాయణపేట, మార్చి 27 ప్రభాతవార్త : నారాయణపేట నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్-1 ఆధ్వర్యంలో జాజాపూర్ గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రోగ్రామ్ అధికారి జి. శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా మూడవ రోజు గ్రామంలోని 12 వార్డుల్లో వాలంటీర్లు పలు అంశాలపై సమగ్ర సర్వే చేపట్టారు. ఈ సర్వేలో ప్రధానంగా అక్షరాస్యత స్థాయి, బాల కార్మికుల పరిస్థితి, పాఠశాల డ్రాపవుట్లు, మరుగుదొడ్ల వినియోగం, ప్రభుత్వ పథకాల అమలు, చేనేత కార్మికుల జీవన విధానం వంటి అంశాలపై సమాచారం సేకరించారు. అలాగే గ్రామస్తులకు పచ్చదనం, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ, మరుగుదొడ్ల వినియోగం వంటి విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు అశోక్, రాము, ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న అధికారులు

జిల్లా మహా సభల గోడ పత్రిక విడుదల

ఉప్పునుంతల, మార్చి 27 ప్రభాతవార్త : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా మహాసభల గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ విజయవంతం చేయాలని కోరుతూ గోడ పత్రిక విడుదల చేశారు. శుక్రవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా మహాసభలు విజయవంతం చేయాలంటూ కోరుతూ గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పాత్కుల కురుమయ్య, మండల అధ్యక్షులు బొల్లె లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు జక్క బాల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి సిద్ధార్థ, గంధం స్వామి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ ఆలూరి శ్రీనివాసులు, అంబేద్కర్ సంఘం గౌరవ అధ్యక్షులు రామచంద్రయ్య, బి.మహేష్, బొల్లె బాలయ్య, పాత్కుల నీరంజన్,ఎం. రేణయ్య, నరసింహ, చంటి, వెంకటయ్య, అనిల్, మధు,సాయి, అంజి, ప్రవీణ్, తరుణ్, మహేష్, బాను, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం వద్ద గోడ పత్రిక విడుదల దృశ్యం

అభివృద్ధి పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్

మక్తల్ టౌన్, మార్చి 27 ప్రభాతవార్త : మక్తల్ మండలంలోని మద్వార్ గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ డా.శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ నిధులతో కెవిఎ25 సింగిల్ ఫేజ్ విద్యుత్ బుడ్డీలను ఏర్పాటు చేశారు. అలాగే ఎన్ఆర్ఐ ఈజీఎస్ నిధులతో సుమారు రూ.5 లక్షల వ్యయంతో 120 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను 8వ వార్డు నుంచి 9వ వార్డు వరకు ప్రారంభించారు. గ్రామ ప్రజల సౌకర్యార్థం చేపట్టిన ఈ పనులు పూర్తయిన తర్వాత రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు, గత కొంతకాలంగా ఉన్న తక్కువ వోల్టేజ్ సమస్య కూడా పరిష్కారమై విద్యుత్ సరఫరా స్థిరపడుతుందని స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు సంతోష్ రెడ్డి, రాజేశ్వరరావు, గాళ్ల రాములు, వడ్ల శ్రీనివాస్, డా. ఆశప్ప, బొంబాయి శంకరప్ప, ఉపసర్పంచ్ కథనోళ్ళ శివాని, శ్రీనివాస్, వార్డు సభ్యులు గుడిసె పాపమ్మ, బాట నరసింహ బాట జయమ్మ, పులకోరి నాగప్ప గుడిసె రామకృష్ణ, ఆర్ఎంపి నర్సి నాగరాజు, జంగం బసవరాజు, పిడ్డమెల మల్లేష్, దోర్ నింగప్ప, పేట వెంకటయ్య, చిన్నూర్ హనుమంతు, లక్ష్మయ్య, ఎర్రంకోళ్ల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు, వార్డు సభ్యులు, ఇతర నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్

కార్మికులను ప్రభుత్వాలు ఆదుకోవాలి

ఆత్మకూర్ మార్చి 26, ప్రభాతవార్త : రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణరంగంలో పనిచేస్తున్నటువంటి పెయింటింగ్ కార్మికులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకునేందుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ వనపర్తి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరులో జరిగిన ఉమ్మడి ఆత్మకూరు మండలం పెయింటింగ్ వర్కర్స్ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెయింటింగ్ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు 20 లక్షల ప్రమాద బీమా వర్తింపజేసే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు అందజేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను సైతం పెయింటింగ్ కార్మికులను ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతినిత్యం పెయింటింగ్ తో పనిచేస్తున్నటువంటి కార్మికులకు అనేక రసాయనాలతో కూడిన పెయింటింగ్ మూలంగా దీర్ఘకాలిక రోగాలు వచ్చే అవకాశం ఉందని తద్వారా ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. పెయింటింగ్ వర్కర్లను గుర్తించేందుకు రాష్ట్ర మరియు జిల్లా లేబర్ కార్యాలయాలలో ప్రత్యేకంగా గుర్తింపు ప్రక్రియ చేసేందుకు చర్యలు తీసుకోవాలని భవన నిర్మాణ కార్మికులకు అందించే విధంగానే గుర్తింపు కార్డులు, ప్రమాద బీమా వర్తింపజేసేందుకు నూతన చట్టాలను రూపొందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆత్మకూరు మండల అధ్యక్ష కార్యదర్శులు యూసుఫ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

డయాగ్నొస్టిక్ సెంటర్ ప్రారంభించిన ఎమ్మెల్యే

ఉప్పునుంతల,మార్చి 27 ప్రభాతవార్త : అచ్చంపేట పట్టణంలోని లింగాల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్వేతా సిటీ స్కాన్, డయాగ్నొస్టిక్ సెంటర్‌ను శుక్రవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నల్లమల్ల ప్రాంతంలో ఆధునిక వైద్య సదుపాయాలు ప్రజలకు అందుబాటులో ఉంచడం ఎంతో అభినందనీయమని, ఇటువంటి డయాగ్నొస్టిక్ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అనుకూలంగా పరీక్షలు చేయించుకునే అవకాశం కల్పిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా డయాగ్నొస్టిక్ సెంటర్ వైద్య అధికారిణి డా. శ్వేత, కిరణ్ లు ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ గార్లపాటి సుదర్శన్ లను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గంగాపురం రాజేందర్, అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు,మాజీ ఎంపీపీ రామనాథం, బల్మూరు మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ పద్మ, ఉప్పునుంతల తహసీల్దార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ బాల్ రాం నాయక్, అచ్చంపేట ఎయుపిఎస్ ప్రధానోపాధ్యాయులు బిచ్చ నాయక్, కుటుంబ సభ్యులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద విక్రయించాలి

ఉప్పునుంతల, మార్చి 27 ప్రభాతవార్త : మార్క్ ఫెడ్ , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని అచ్చంపేట పట్టణంలోని మార్కెట్ యార్డులో శుక్రవారం టి పిసిసి ఉపాధ్యక్షుడు, నాగర్ కర్నూల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు పండించిన పంటను మధ్య దళారులను ఆశ్రయించకూడదని, ప్రభుత్వం ఏర్పాటు అయినా కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించాలని సూచించారు. అలాగే రైతులకు న్యాయమైన ధర లభించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఈ కేంద్రం ద్వారా రైతులకు సరైన ధర లభిస్తుందని, మధ్య దళారుల ప్రభావం తగ్గుతుందని, పంట విషయం సులభతరంగా జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు ఆదాయాన్ని పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ తో పాటు, అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అడపాల గోపాల్ రెడ్డి, రంగాపూర్ నిరంజన్ షావలి, చైర్మన్ రఫీ, మాజీ ఎంపీపీ రామనాథం,మార్క్ ఫెడ్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.


కొనుగోలు కేంద్రం వద్ద మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

కన్నుల పండువగా శ్రీరాములోరి కళ్యాణోత్సవం

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు

ఉప్పునుంతలలో జరిగిన సీతారాముల కళ్యాణోత్సవం

పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి,మార్చి27 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్‌పట్టణంలోని శ్రీ రామస్వామి దేవాలయంలో శ్రీ రామనవమి సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. శుక్రవారం ఎమ్మెల్యే కూచకుళ్ల సరిత రాజేష్‌రెడ్డి దంపతులు, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డిలు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించేలా చూడాలని కోరారు. ప్రజలు కూడా ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ అత్యవసర పరిస్థితులలో బయటకు రావాలని కోరారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఉత్సవకమిటీ తీసుకున్న చర్యలను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే దంపతులు పాల్గొని, సంఘ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, వైస్ చైర్మన్ బాదం రమేష్ , స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాములోరి కళ్యాణం

వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త: వెల్దండ మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ఆలయాలను పచ్చని తోరణాలతో అలంకరించి సీతారాముల వారి కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా కనుల పండవగా అర్చకులు నిర్వహించారు. వెల్దండ మండల కేంద్రంలోని బ్రహ్మగిరి దేవాలయంలో రాజయ్య పద్మమ దంపతులు బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో పూరి ప్రకాష్ దంపతులు సీతారాముల కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. బుధవార్ పేట ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్వహించిన కళ్యాణోత్సవానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి దంపతులు పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొని కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించారు. భక్తులకు అన్నదానం ప్రసాదాలు అందజేశారు. పెద్దాపూర్ లో సీతారాముల కళ్యాణోత్సవంలో టాస్క్ సిటిఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొని కళ్యాణోత్సవంలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని తిలకించారు.ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ యెన్నం భూపతి రెడ్డి, ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, రిటైర్డ్ టీచర్ వై.కృష్ణారెడ్డి, ఉప్పు ఆంజనేయులు, కాంట్రాక్టర్ శిశుపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ చిందం కృష్ణయ్య, పుల్లయ్య, వార్డు సభ్యులు వెంకటేష్, వాణి, పురుషోత్తం చారి, రమేష్, మల్లేశ్వరి, రాజు తోపాటు తదితరులు ఉన్నారు.

ఘనంగా సీతారాముల కళ్యాణోత్సవం

ఉప్పునుంతల, మార్చి 27 ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వదినం పురస్కరించుకొని శుక్రవారం మండలంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మండలంలోని వెల్టూర్,పెనిమిళ్ళ,మామిళ్ళపల్లి , కంసాని పల్లి, ఉప్పరిపల్లి, అయ్య వారి పల్లి, తిప్పాపూర్‌గ్రామాలలో సీతారాముల కళ్యాణ మహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. కళ్యాణంలో ఆయాగ్రామాల సర్పంచులు కళ్యాణ మహోత్సవంలో కూర్చొని సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు.మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర, చెన్నకేశవ ఆలయంలో సీతారాముల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా కొనసాగింది. వధువు తరుపున గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు,కవిత దంపతులు, వధువు తరఫున అలయ కమిటీ చైర్మన్ కట్ట నారాయణ రెడ్డి, సుగుణమ్మ దంపతులు, కూర్చొని వివాహం జరిపించారు. కళ్యాణోత్సవం తిలకించేందుకు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు,ఉపసర్పంచ్ అంతటి శైలజ వెంకటయ్యగౌడు, గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు,గ్రామ పెద్దలు తిప్పర్తి రుక్మారెడ్డి, కొత్త పెద్ద జంగిరెడ్డి,కట్ట చిన్నజనార్దన్ రెడ్డి,మాజీ ఎంపీపీ తిప్పర్తి అరుణ నరసింహారెడ్డి,ఎసై వెంకట్ రెడ్డి దంపతులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, జిల్లా ఉపాధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి,పాపి శెట్టి కుమారస్వామి, సింగిల్ విండో మాజీ డైరెక్టర్ సూరం నారాయణ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోర లింగమయ్య,సూరం వెంకట్ రెడ్డి, పెద్దిరెడ్డి బూషి రెడ్డి, కర్ణాటి సత్యం, కట్ట అశోక్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ తిప్పర్తి జగన్మోహన్ రెడ్డి, ఆలయ కమిటీ నిర్వాహకులు,మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మరో శిరసన గండ్లను తలపించిన శ్రీరామ గట్టు

మండలంలోని కంసానిపల్లి సమీపంలో ఉన్న శ్రీరామ గట్టుపై గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సీతారాముల కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. అచ్చంపేటలోని రెండో సిరసనగండ్లను తలపించేలా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కళ్యాణ మండపంలో భారీ జనసమూహం మధ్య సీతారాముల కళ్యాణోత్సవం ఘనంగా జరిగింది.కార్యక్రమంలో యాదిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి, జగత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, పర్వతాలు, దూరం నరేష్,దొడ్ల అంజయ్య గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆత్మకూరులో ఘనంగా రాములోరి కళ్యాణం

ఆత్మకూర్ మార్చి 27, ప్రభాత వార్త : శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం లో సీతారాముల కళ్యాణం ఘనంగా జరుపుకున్నారు. జూరాల, బాలకృష్ణాపూర్ తదితర గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను భక్తులు వేదమంత్రాలు చరణాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో జరిపిన రాములోరి కళ్యాణానికి ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ నాగమణి వైస్ చైర్మన్ నల్గొండ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా ఆత్మకూరు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేష్, తులసిరాజు యాదవ్, గంగాధర్ గౌడ్ తదితరులు పాల్గొని వేదమంత్ర చరణాల మధ్య జరిగిన రామూరి కళ్యాణోత్సవంలో పాల్గొని ఆశీర్వచనాలు పొందారు. పట్టణంలోని హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో జరిగిన రామలూరి కళ్యాణోత్సవంలో పట్టణ ప్రముఖులతో పాటుగా పలువురు మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా వందలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

శ్రీరామ కొండలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణం

కోయిలకొండ మార్చి 27, ప్రభాత వార్త : మండల కేంద్రమైన కోయిలకొండకు అతిసమీపంలో గల శ్రీరామకొండ దివ్య క్షేత్రంలో శ్రీరామనవమి నీ పురస్కరించుకొని వైభవంగా కన్నుల పండుగలా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. శ్రీ సీతారాముల కళ్యాణానికి గ్రామ సర్పంచ్ సుజాత ఆనంద్ పట్టువస్త్రాలను, తలంబ్రాలను సమర్పించారు, వేద పండితులైన బ్రాహ్మణోత్తములు, ఆలయ పూజారులు రఘు రామాచారి, డి ఎం రాఘవేందర్రావులు వేదమంత్రోక్షరాణాల మధ్య అనుకున్న సమయానికి శ్రీసీతారాముల కళ్యాణాన్ని కమనీయంగా జరిపించారు.రాములోరి కళ్యాణాన్ని తిలకించేందుకు భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పెద్దఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.రవీందర్, గ్రామ మాజీ సర్పంచ్ బి కృష్ణ, గ్రామ ఉప సర్పంచ్ డి తిరుపతయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి రోజా జగన్ గౌడ్, ఆలయ నిర్వాహకులు బి వెంకటనారాయణ, వార్డు సభ్యులు పానుగంటి నాగేష్, ఎం భరత్ కుమార్, ఎం రామస్వామి, మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, గ్రామ పెద్దలు బి శేఖర్, బండి నాగరాజు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

అత్మకూర్‌లో కళ్యాణోత్సవంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ తదితరులు

కోయిలకొండలో రాములోరి కళ్యాణంలో పాల్గొన్న భక్తులు

దామరగిద్దలో ఉత్సవ మూర్తులను ఊరేగింపు..

శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహణ

దామరగిద్ద, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని శ్రీ సీతారాముల దేవాలయంలో శ్రీరామ నవమి సందర్భంగా శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శ్రీ అద్దన్ కనికిరెడ్డి నివాసం నుండి ఉత్సవ మూర్తులను గ్రామంలోని పుర వీధుల గుండా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి రామాలయంలో ప్రతిష్ఠించారు. అనంతరం శ్రీ సీతారాముల దివ్య కల్యాణం వైభవంగా నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై దర్శించుకుని ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.ఉదయం నుంచే ఆలయంలో భక్తుల రద్దీ నెలకొని, కార్యక్రమం అంతటా భక్తి వాతావరణం నెలకొంది.కల్యాణోత్సవం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అద్దన్ కనికిరెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, ఉప సర్పంచ్ సత్యనారాయణ, బాల్ రెడ్డి, గోపాలరావు, అశోక్, బసిరెడ్డి, గుండయ్య, శశిధర్ తదితరులు, గ్రామ పెద్దలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవలందించారు.భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయగా, అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ మహోత్సవాన్ని మరింత వైభవంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

మక్తల్ శ్రీ పడమటి ఆంజనేయ స్వామి భూముల అన్యాక్రాంతంపై గర్జన

అధికారులు దేవుడి ఆస్తులు రక్షించడానికా?

లేక ప్రైవేట్ వ్యక్తులకు దొడ్డిదారిన అప్పగించడానికా?

విలువైన భూమి పోతుంటే అధికారులు పట్టించుకోరా

రాజకీయ నాయకులకు ఓట్లు

కావాలి కానీ, దేవుడి ఆస్తుల రక్షణ పట్టదా

నిర్లక్ష్యంపై వాకిటి అంజనేయులు ముదిరాజ్ హెచ్చరిక

మాట్లాడుతున్న వాకిటి అంజనేయులు ముదిరాజ్

మక్తల్ టౌన్, మార్చి 27 ప్రభాతవార్త : శ్రీ పడమటి ఆంజనేయ స్వామికి చెందిన కోట్లవిలువైన ఆస్తులను కొందరు స్వార్థపరులు, అవినీతి అధికారులు కలిసి ప్రైవేట్ వ్యక్తుల పాలు చేస్తున్నారని జ్యోతిరావు పూలే బీసీ సంఘం వ్యవస్థాపకులు వాకిటి అంజనేయులు ముదిరాజ్ తీవ్రంగా ధ్వజమెత్తారు.మక్తల్ లోని సర్వే నంబర్ 35లో ఉన్న 8ఎకరాల 24గుంటల భూమి స్వామివారి ఆస్తి అని రికార్డులు చెప్తున్నాయి.కానీ,దేవాదాయశాఖ ఈవో, జూనియర్ అసిస్టెంట్ మరియు ప్రస్తుతచైర్మన్‌ల నిర్లక్ష్యంవల్ల నేడు ఆ భూమి ప్రైవేట్ వ్యక్తుల హస్తగతమైంది. కోర్టులో కనీసం అడ్వకేట్ ఫీజులు చెల్లించకుండా, నోటీసులకు స్పందించకుండా కావాలనే కేసును నీరుగార్చారు. ఇది నిర్లక్ష్యం కాదు వందల కోట్ల కుంభకోణం అని జ్యోతిరావు పూలే సంఘం వ్యవస్థాపకులు వ్యవస్థాపకులు వాకిటి ఆంజనేయులు ధ్వజమెత్తారు. గతంలో కూడా ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి మక్తల్ తహశీల్దార్ వరకు, ఎంపీ డీకే అరుణమ్మ,స్థానిక ఎమ్మెల్యే వరకు అందరికీ వినతిపత్రాలు ఇచ్చినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దేవుడి ఆస్తులు రక్షించాల్సిన అధికారులే భక్షకులుగా మారారని వాకిటి ఆంజనేయులు మండిపడ్డారు. రామ్‌లీలా మైదానం అద్దెలు, గుడి దుకాణాల కిరాయిలు, భక్తుల కానుకల ద్వారా లక్షలాది రూపాయల ఆదాయం వస్తోంది. ఈ డబ్బు అంతా ఎవరి జేబుల్లోకి వెళ్తోంది గుడి భూముల కోసం కోర్టులో వాదించే లాయర్లకు ఇచ్చేందుకు డబ్బులు లేవా లేక ప్రైవేట్‌వ్యక్తుల దగ్గరముడుపులు అందుకుని మౌనంగా ఉంటున్నారనీ అనుమానం వ్యక్తం చేస్తున్నామన్నారు. కనీసం ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొకపోతే, మక్తల్ ప్రజలందరినీ ఏకం చేసి చలోదేవాలయం పిలుపునిస్తామని తెలియజేశారు.నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేసి ప్రత్యేక అధికారిని నియమించి కేసును రీఓపెన్ చేయించాలనీ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాగనూరు మండల కన్వీనర్ నజీర్,మక్తల్ మున్సిపాలిటీ కురవ అంజి,రాఘవేందర్,భీమేష్,కిజర్ పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి రథోత్సవం ఎమ్మెల్యే బండ్ల

కెటిదొడ్డి మార్చి 27, ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గం కె.టి దొడ్డి మండల పరిధిలోని ఇర్కిచేడు గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి వారి మఠము రథోత్సవం వేడుకలు (జాతర) సందర్భంగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి స్వామి ఆశీస్సులను పొందడం జరిగింది.ఎమ్మెల్యే నాయకులు శాలువా కప్పి పుష్పగుచ్చం ఇచ్చి ఘనంగా సత్కరించారు.ఎమ్మెల్యేకి స్వామీజీ శాలువా కప్పి ఆశీర్వదించడం జరిగింది. ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలందరికీ శ్రీరామనవమి , జాతర శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో సంస్కృతి సాంప్రదాయాలు గౌరవిస్తూ ప్రతి సంవత్సరం జాతరలు దేవరలు ఆనవాయితిగా గ్రామంలో ప్రతి ఒక్కరు కలిసిమెలిసి జరుపుకునే పండగ ప్రతి ఇంట్లో సంతోషం వాతావరణం నెలకొల్పడం అని తెలిపారు.శ్రీ సద్గురు తిక్కఈరప్పస్వామి వారి ఆశీస్సులతో ఈ సంవత్సరం రైతుల కు, అన్ని ప్రజలకు అన్ని రకాల వ్యాపారాలు దినదిన గద్వాల నియోజకవర్గం అభివృద్ధి చెందాలని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామివారిని కోరుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


రథోత్సవానికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే బండ్ల

నేడు రథోత్సవం విజయవంతం చేయాలి

సర్పంచు చింత గాళ్ళ శ్రీనివాసులు

ఉప్పునుంతల, మార్చి 27, ప్రభాతవార్త : శ్రీరామనవమి పర్వనాన్ని పురస్కరించుకొని జరుగుతున్న బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు శనివారం వేకువజామున జరుగు రథోత్సవం (తేరు) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సర్పంచ్ చింత గాళ్ళ శ్రీనివాసులు, తేరు ఉత్సాహ కమిటి సభ్యులు కోరారు. గ్రామస్తుల సహకారంతో గత మూడు సంవత్సరాల నుంచి జరుగుతున్న ఉత్సాహాల్లో భాగంగా ఈ సంవత్సరం కనివిని రీతిలో జరుగుతున్న ఉత్సాహాల కు భారీ సంఖ్యలో పాల్గొని వైభవంగా జరుగుతున్న రథోత్సవం కార్యక్రమాన్ని తిలకించి విజయవంతం చేయాలని కోరారు.అదేవిధంగా ఉదయం9 గంటలకు ట్రాక్టర్స్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు, ప్రజలకు ఎట్ల నరేష్ యాదవ్ పద్మావతి ఇండస్ట్రీస్ వారి సౌజన్యంతో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు సర్పంచు శ్రీనివాసులు వివరించారు. బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయడానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

గ్రామ సర్పంచ్ ఎం.రాము నాయక్


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కోయిలకొండ మార్చి 27, ప్రభాతవార్త : కోయిల్ కొండ మండలం రాజు నాయక్ తాండ గ్రామపంచాయతీ గేటు దగ్గర రాజు నాయక్ తాండ వెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఎం రాము నాయక్ అన్నారు. శ్రీరామనవమి పర్వదినం నాడు ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని తాండ వెల్పర్ సొసైటీ అధ్యక్షులు కే ప్రకాష్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చలివేంద్రాలు బాట సారుల దాహార్తి తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ నాయక్, శ్రీను నాయక్ ,శ్రీరామ్ నాయక్, గోవిందు, సూర్య నాయక్ ,వి రవి నాయక్ టీచర్, వి పవన్ కుమార్, తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా రాములోరి కళ్యాణం

■ బూరెడ్డిపల్లిలో మార్మోగిన రామ నామస్మరణ
■ కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

జడ్చర్ల, మార్చి 27 ప్రభాతవార్త: శ్రీసీతారాముల వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధి లోని 7వవార్డు బూరెడ్డిపల్లిలో శ్రీరామనవమి ఉత్సవాలలో భాగంగా సీతారాముల కళ్యాణం ఉత్సవం కన్నుల పండుగగా సాగింది. స్వామివారి కళ్యాణ ఉత్సవంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు డా.సి. లక్ష్మారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవంలో గ్రామస్తులు, నాయకులు, యువకులు పెద్దఎత్తున తరలివచ్చి భక్తిశ్రద్ధలతో కళ్యాణాన్ని తిలకించారు. మాజీ మంత్రితో బిఆర్ఎస్ యువ నేత చించోడు అభిమన్యురెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య, డిసిఎంఎస్ మాజీచైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, కృష్ణరెడ్డి, శివరాంరెడ్డి, పడాల మల్లేష్, జిటిఎన్ నర్సింహులు, కేశవులు, రాజు, ఆంజనేయులు, శ్రీను, నాయకులు పిట్టలమురళి, నాగిరెడ్డి, శంకర్‌నాయక్, నవీన్‌చంద్ర పాల్గొన్నారు.

సీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

ఎల్‌పిజి గ్యాస్ సిలిండర్లకు, పెట్రోల్ డీజిల్‌కు ఎలాంటి కొరత లేదు

● వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి, మార్చి27, ప్రభాతవార్త: జిల్లాల్లో గృహావసరాలకు ఎల్‌పిజి సిలిండర్లకు గాని పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి కొరత లేదనీ ప్రజలు వదంతులు నమ్మి ప్రస్తుత అవసరం లేకున్న ముందస్తు కొనుగోలుకు ప్రయత్నం చేయవద్దని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి నేడొక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో అవసరానికి అనుగుణంగా పెట్రోల్, గ్యాస్ నిలువలు ఉండటంతో పాటు అవసరానికి మించి సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అన్ని జిల్లాలతో పాటు వనపర్తి జిల్లాకు ఎప్పటికప్పుడు డిమాండుకు అనుగుణంగా సరఫరా అవుతున్నాయని, భవిష్యత్తులో సైతం ఎలాంటి కొరత ఏర్పడటానికి అవకాశం లేదన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మి ప్రస్తు తం అవసరం లేకున్నఅవసరానికి మించికొనుగోలు చేయడం వల్లమాత్రమే సమస్యలు వస్తా యని తెలిపారు. ప్రస్తుతం కమర్షియల్ సిలిండర్ల సరఫరా సైతం పెంచడం జరిగిందన్నారు. ప్రజలు వదంతులు నమ్మవద్దని, గ్యాస్ సిలిండర్లు, పెట్రోల్, డీజిల్‌కు జిల్లాలో ఎలాంటి లోటు లేదని తెలియజేశారు.

జనసేన మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో రామ్ చరణ్ జన్మదిన వేడుకలు, రక్తదాన శిబిరం

మక్తల్ టౌన్, మార్చి27 ప్రభాతవార్త : మక్తల్ పట్టణం లో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని టీమ్ రామ్ చరణ్ ఆదేశాలతో మక్తల్ జనసేన పార్టీ ఇంచార్జ్, తెలంగాణ యువజన విభాగం ఆడ్ హాక్ కమిటీ సభ్యులు డా. మణికంఠ గౌడ్ ఆధ్వర్యం లో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండయ్య, బిజెపి నాయకులు కౌన్సిలర్‌లు రాజశేఖర్ రెడ్డి, పీకే నరసింహ, కురువ హనుమంతు రాజా గౌడ్ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమన్ని జనసేన పార్టీ నిర్వహించినందుకు జన సైనికులను అభినందించారు.

చలివేంద్రాల ఏర్పాటు అభినందనీయం

కోయిలకొండ మార్చి 27,ప్రభాతవార్త : కోయిల్ కొండ మండలం రాజు నాయక్ తాండ గ్రామ పంచాయతీ గేటు దగ్గర రాజు నాయక్ తండ వెల్పర్ సొసైటీ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని గ్రామ సర్పంచ్ ఎం రాముడునాయక్ అన్నారు. శ్రీరామ నవమి పర్వదినం నాడు ఏర్పాటుచేసిన ఈ చలివేంద్రాన్ని తండా వెల్పర్ సొసైటీ అధ్యక్షులు కే ప్రకాష్ నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ చలివేంద్రాలు బాట సారుల దాహార్తి తీర్చేందుకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నరేష్ నాయక్, శ్రీను నాయక్ ,శ్రీరామ్ నాయక్, గోవిందు, సూర్య నాయక్ ,వి రవినాయక్ టీచర్, వి పవన్‌కుమార్, తాండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.


చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ డాక్టర్ సెల్ వైద్య ఆరోగ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా డా॥ యెన్నం హరికాంత్ రెడ్డి

వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన డా॥ యెన్నం హరికాంత్ రెడ్డిని గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ వైద్య ఆరోగ్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు డా॥ ఎం.రాజీవ్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని హరికాంత్ రెడ్డి అందుకున్నారు. ఈ సందర్భంగా డా॥ యెన్నం హరి కాంత్ రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పజెప్పిన సీఎం రేవంత్ రెడ్డి, టీపీసీసీ మహేష్ కుమార్‌గౌడ్, సిడబ్ల్యూసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను నిరుపేద ప్రజలను అందేవిధంగా చూస్తామన్నారు.

నియామక పత్రం అందుకుంటున్న యెన్నం హరికాంత్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

వెల్దండ, మార్చి 27 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. వెల్దండ మండల కేంద్రంలోని 8వ వార్డులో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ శిశుపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీను ముదిరాజ్, రషీద్, భరత్ గౌడ్, పిల్లి దేవేందర్, జంగిలి ఆనంద్, మల్లేశ్వరి, రంగనాథం, కవిత, రమేష్, వాణి, పురుషోత్తం చారి, కిష్టాలు, కొండయ్య, వెంకటేష్, శేఖర్, రాజేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

సీతా అశోక చెట్ల పంపిణీ

జడ్చర్ల, మార్చి 27 ప్రభాతవార్త: జడ్చర్ల లోని డా. బూర్గుల రామకృష్ణ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్ లో నేషనల్ బయోడైవర్సిటీ అథారిటీ, చెన్నై వారి సహాయ సహకారాలతో పెంచిన సీతా అశోక చెట్లను పంపిణీ చేసినట్లు గార్డెన్ సమన్వయకర్త డా. బి. సదాశివయ్య తెలిపారు. ఈ సీతా అశోక చెట్ల శాస్త్రీయ నామం సరాక అశోక అని దీనిలోని ప్రతి భాగమూ ఆయుర్వేద వైద్యవిధానంలో అశేషంగా వినియోగింపబడ్డాయి అని తెలియజేశారు. శ్రీరామనవమి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలోని సీతా రామాంజనేయ దేవాలయంలో ఈ చెట్లను పంపిణీ చేశామని, ఈ చెట్లను భక్తులు ఆసక్తికరంగా తీసుకెళ్లారని తెలిపారు. సుమారుగా కళాశాల గార్డెన్‌లో 5000 మొక్కలను అభివృద్ధి చేసి అందులో 1500 మొక్కలను జడ్చర్ల పుర ప్రముఖులకు ,ప్రజలకు పంచామని సదాశివయ్య తెలిపారు. కార్యక్రమంలో డా. సదాశివయ్యతో పాటు వాలంటీర్లు భరత్, రవీందర్, అనూష, ఆలయ కమిటీ సభ్యులు సునీల్, ప్రహ్లాద్, సాంగ్ దేవ్, ఆనంద్ రెడ్డి, రవితేజ, రఘురాం పాల్గొన్నారు.

మొక్కలు అందజేస్తున్న సదాశివయ్య

అక్షర స్కూల్ గుర్తింపు వెంటనే రద్దు చేయాలి

◆ అక్రమ కేసులు రాజకీయ ప్రేరేపిత చర్యకు నిదర్శనం
◆ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, సిపిఎం జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు

వనపర్తి, మార్చి 27 ప్రభాతవార్త: అక్షర స్కూల్‌లో మైనార్టీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడిని, సంఘటన వెలుగులోకి రాకుండా పాఠశాల యాజమాన్యం దాచిపెట్టడం రాజకీయాలకతీతంగా ఖండించాలని పత్రికా సమావేశంలో గట్టు యాదవ్, పుట్ట ఆంజనేయులు, పలుస రమేష్‌గౌడ్, షేక్‌జహంగీర్, హేమంత్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. గట్టు యాదవ్ మాట్లాడుతూ అక్రమ కేసుల నుండి బిఆర్ఎస్ నాయకులకు ఊరట కలగడం పోలీస్ అధికారులకు చెంపపెట్టు లాంటిదని అన్నారు. ఎమ్మెల్యే తొత్తులుగా మారి పోలీస్ అధికారులు నిన్న ప్రవర్తించిన తీరు ప్రజలలో పోలీస్ వ్యవస్థపై చులకన భావం ఏర్పడ్డదని అన్నారు. సంఘటన జరిగిన బాధిత కుటుంబానికి తోడుగా నిలవాల్సిన ఎమ్మెల్యే బిఆర్ఎస్‌నాయకులపై కక్ష్యసాధింపు చర్యలకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఎమ్మెల్యే మైనారిటీ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ అక్షర స్కూల్‌లో మైనార్టీ విద్యార్థినిపై జరిగిన లైంగిక దాడి సహించరానిది అని ఆంజనేయులు అన్నారు. మార్చి 23 తారీఖు సంఘటన జరిగితే యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వకుండా దాచిపెట్టి పెద్ద నేరం చేసిందని యాజమాన్యంపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల భావోద్వేగంతో జరిగిన దాడిని రాజకీయ ప్రేరేపిత చర్యగా చేసి బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు పెట్టడాన్ని ఆంజనేయులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే దశల వారీగా ఉద్యమ చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలుస రమేష్ గౌడ్, షేక్ జహంగీర్, హేమంత్ ముదిరాజ్ మాట్లాడుతూ కలెక్టర్ వెంటనే జోక్యంచేసుకొని స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని అక్రమ కేసులు ఎత్తివేయాలనిడిమాండ్ చేశారు. మైనార్టీ ఓట్లు దండుకుని గెలిచి మైనార్టీ విద్యార్థినిపై లైంగిక దాడి జరిగితే యాజమాన్యానికి కొమ్ము కాయడం ఎమ్మెల్యే కు తగదని అన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ మదన్, జోహెబ్ హుస్సేన్,సమద్, ఇమ్రాన్, అస్లాం, జెమిల్, సిపిఎం నాయకులు పరమేశ్వర చారి, డి.కురుమయ్య, బాలస్వామి ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం

◆ కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి

దేవరకద్ర, మార్చి 27 ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని కౌకుంట్ల మండల అధ్యక్షులు రాఘవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కృష్ణయ్య, ఉప సర్పంచ్ సలాం సిసి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివృదే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి నాణ్యమైన సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం అందజేస్తుందని రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గొల్ల నరసింహులు, బోయదాసు, గొల్ల రాములు, గొల్ల దాసు, మాసన్న, ఘటన, జములన్న, శాంతన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

అరైవ్ అలైవ్ ప్రచారంలో ఆటో డ్రైవర్లకు అవగాహన

నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి : ఎస్పీ వెంకటేష్ గౌడ్

ధన్వాడ, మార్చి 27 ప్రభాతవార్త: జిల్లా ఎస్పీ డా. వినీత్ ఆదేశాల మేరకు ధన్వాడ టౌన్‌లో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ మూడో విడత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆటో డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ రోడ్డు భద్రతా నిబంధనలపై వారికి అవగాహన కల్పించారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా యూనిఫాం ధరించడం, అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని సూచించారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్ వంటి పత్రాలను ఎప్పుడూ తమ వద్ద ఉంచుకోవాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో ప్రతి డ్రైవర్‌బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా తమ ప్రాణాలతో పాటు ప్రయాణికుల భద్రతను కూడా కాపాడవచ్చని పేర్కొన్నారు. అదనపు ప్రయాణికులను ఎక్కించడం ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లం ఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేస్తూ, అన్ని ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీస్ అధికారులు

ఉత్సాహంగా కోలాటాల పోటీలు

ఉప్పునుంతల మార్చి27 ప్రభాతవార్త: శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో కోలాటాల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈనెల 26 నుంచి 29 వరకు గ్రామ సర్పంచ్ చింత గాళ్ళశ్రీనివాసులు, కేదారేశ్వర, తేరు ఉత్సాహ కమిటి ఆధ్వర్యంలో శ్రీరామనవమి మహోత్సవాలను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవ అనంతరం సాయంత్రం కోలాటాల పోటీలను నిర్వహించారు. ఇందులో 09 జట్లు పాల్గొన్నాయి. చిన్నారులు వేసిన కోలాటాలను మండల ప్రజలు ఆసక్తితో తిలకించారు. ఈ పోటీల్లో పాల్గొన్న చిన్నారులు అబ్బురపరిచే వస్త్రాధారణ ఘల్లుమనే గజ్జలు, ఆకట్టుకునే కోలలు ధరించి ప్రేక్షకులనుఆకట్టుకున్నారు. కోలాట పోటీలను తిలకించారు. ఈ పోటీల్లో ఉత్తమంగా కోలాటాలు వేసిన టీం లను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింత గాళ్ళశ్రీనివాసులు, తేరు ఉత్సాహ కమిటి సభ్యులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


ఉప్పునుంతలలో కోలాటాలు వేస్తున్న చిన్నారులు

కోలాటం పోటీలను నేలపైన కూర్చొని వీక్షించిన సర్పంచు...

శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారంరాత్రి క్రీడాప్రాంగణంలో జరుగుతున్న కోలాటంపోటీలను ఉప్పు నుంతల సర్పంచు చింతగాళ్ళ శ్రీనివాసులు నేలపైన కూర్చొని వీక్షించారు.

తిరుమలాయపల్లి హత్య కేసులో నిందితుల అరెస్ట్

రిమాండ్‌కు తరలింపు

ఖిల్లాగణపురం మార్చి27, ప్రభాతవార్త: మండల పరిధిలోని తిరుమలయ్యపల్లి గ్రామానికి చెందిన మొల్గర శేషమ్మ ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందింది. మృతురాలి కుమారుడు కుర్మయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అదే గ్రామానికి చెందిన మొలగర కృష్ణయ్య పై ఫిర్యాదు దారుడు అనుమానం వ్యక్తం చేయడంతో అతడితో పాటు టీడీ గుట్ట మహబూబ్నగర్లో నివాసం ఉండే ముచ్చింతల కురుమూర్తిని శుక్రవారం కొత్తకోట ఇంచార్జ్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించారు. వారి కథనం ప్రకారం మృతురాలుతో అక్రమ సంబంధం పెట్టుకున్న కృష్ణయ్య గత 25 సంవత్సరాలుగా సహజీవనం గడుపుతున్నారని ఇటీవల మృతురాలు మరొక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకున్నదని అనుమానంతో ఈ నెల 22న హత్య చేశారు. ముచ్చింతల కురుమూర్తి ఆటోలో మృతురాలి శవాన్ని మరుసటి రోజు 23వ తేదీన తిరుమలయ్య పల్లి శివారు హనుమాన్ కత్వకుంట కాల్వలో పడేశామనీ ఒప్పుకోవడంతో నిందితులు ఇద్దరిని రిమాండ్ కు తరలించినట్లు కొత్తకోట ఇన్చార్జి సీఐ రత్నం ఎస్సై వెంకటేష్ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో సహకరించిన కానిస్టేబుల్‌లో లింగం, రాజు, చైతన్య కుమార్, మునువార్లను సిఐ అభినందించారు.



మృతురాలి హత్య కేసు వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

చిన్నంబావి, మార్చి 27 ప్రభాతవార్త : మండల పరిధిలోని పలు గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దగడపల్లి, పెద్దమరూరు, చిన్నమరూర్, వెల్లటూరు, బెక్కం, గూడెం, పెద్దదగడ, అమ్మాయి పల్లి, వెలుగొండ తదితర గ్రామాల్లో శ్రీరామనవమి పండగ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణాన్ని నిర్వహించారు. దగడపల్లి గ్రామంలో తాలూకా స్థాయి ఎద్దుల బండ లాగుడు పోటీలు నిర్వహించారు. కొప్పునూరు గ్రామానికి చెందిన మధుసూదన్ రెడ్డి రైతు ఎద్దులు మొదటి బహుమతి గెలుచుకోవడం జరిగింది. మొదటి బహుమతి దగడపల్లి గ్రామానికి చెందిన కీ॥శే॥ బిజ్జ శామలమ్మ బుద్దన్నలా జ్ఞాపకార్థం వారి కుమారుడు కేశవులు 20 వేల రూపాయలు అందజేశారు. రెండవ బహుమతి సుబ్బన్న కురుమయ్య గెలుపు పొందగా గ్రామ సర్పంచ్ గంగాధర్, ఉప సర్పంచ్ శంకర్ కలిసి 15వేల రూపాయలు అందజేశారు. మూడో బహుమతి జటప్రోలు కు చెందిన దర్గా స్వామి గెలుపొందగా బహుమతి ప్రధానం మల్లికార్జున్ 10 వేల రూపాయలు అందజేశారు. నాలుగో బహుమతి కొప్పునూరు గ్రామానికి చెందిన నంది మధు సత్య రెడ్డి గెలుపు పొందగా వెంకట్రావు 5 వేల రూపాయలు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో బహుమతి ప్రధానంలో చెన్నమ్మ, చెన్నకేశవులు, సువర్ణ, శివలింగం, రవితేజ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశ్రీశ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి (మఠము) రథోత్సవం

హాజరైన గద్వాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ సరితా తిరుపతయ్య

కెటిదొడ్డి మార్చి 27, ప్రభాతవార్త: గద్వాల నియోజకవర్గం మండలం పరిధిలోని ఇర్కిచేడు గ్రామంలో శ్రీరామనవమి పర్వదిన పురస్కరించుకొని శ్రీశ్రీశ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి వారి (మఠము) జాతర మహోత్సవానికి హాజరై, స్వామి వారి రథోత్సవానికి కొబ్బరికాయ కొట్టి, ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి, స్వామి వారి ఆశీస్సులను పొందారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య గ్రామ నాయకులు శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇర్కిచేడు గ్రామ ప్రజలందరికీ శ్రీశ్రీశ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామివారి జాతర మహోత్సవం శుభా కాంక్షలు తెలిపారు. శ్రీ సద్గురు తిక్క ఈరప్ప స్వామి జాతర మహోత్సవ సందర్భంగా గ్రామంలో పండగ వాతావరణం నెలకొందని పేర్కొన్నారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన స్వామివారిని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు ఆనంద్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో రేపు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ

ధన్వాడ, మార్చి 27 ప్రభాతవార్త : మండల కేంద్రమైన ధన్వాడలో శనివారం సాయంత్రం 5 గంటలకు ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించనున్నట్లు ఎంపీ డీకే అరుణ తెలిపారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ శివాజీ మహారాజ్ దేశభక్తి, ధైర్యసాహసాలకు ప్రతీకగా నిలిచిన మహనుభావుడని పేర్కొన్నారు. యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి యువత, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. కార్యక్రమం సందర్భంగా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు భారీగా హాజరు కానున్నారు.

వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి 100 సిమెంట్ బస్తాల అందజేత

దామరగిద్ద, మార్చి 27 ప్రభాతవార్త: దామరగిద్ద మండలం అన్నాసాగర్ గ్రామంలో శ్రీవిరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన ఆలయ నిర్మాణ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగుతోంది. ఆలయ నిర్మాణ పనులు వేగంగా సాగుతుండగా గ్రామస్థులు, దాతలు స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నారు. ఈ సందర్భంగా అన్నాసాగర్ గ్రామానికి చెందినపిచ్చకుంట్ల మధు ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా 100 సిమెంట్ బస్తాలను దానం చేశారు. ఆయన సేవలను ప్రశంసిస్తూ ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధికమిటీ అధ్యక్షులుమోహన్‌రాజ్, మాజీ సర్పంచ్ రాములు, వార్డ్ మెంబర్ పరబ్రహ్మం, దేవారి పెద్ద అంజయ్య గౌడ్, జైదీ కిష్టప్ప, శివన్న, గంపలి మాణిక్యప్ప, కిందిగెరి కాకులారం లక్ష్మప్ప, కోట్ల భీములు, కోట్లశివప్ప, మొగల్ మడ్క కుర్వ సాయప్ప, హరిజన్ కనకప్ప, కావాలి వెంకటప్ప, ఇట్లపురం చిన్న హన్మప్పతో పాటు గ్రామపెద్దలు, భక్తులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆలయ నిర్మాణానికి గ్రామప్రజలు, దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని గ్రామస్థులు తెలిపారు ఆలయనిర్మాణంలో భాగస్వామ్యం కావడం ప్రతి ఒక్కరికీ మహా పుణ్యం. భక్తులు పరిశుభ్రతను పాటిస్తూ, భక్తి భావంతో దర్శనం చేసుకోవాలి. యువత ధర్మమార్గంలోనడిచిసంప్రదాయాలనుకాపాడాలి"అని సూచించారు.

దుప్పట్లు పంపిణీ చేసిన చిరు అభిమానులు

వడ్డేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: సినీ హీరో మెగాస్టార్ చిరంజీవి రామ్ చరణ్ అభిమానులు ఉదారతను చాటుకున్నారు. శుక్రవారం రామ్ చరణ్ జన్మదిన సందర్భంగా స్థానిక రాజోలి మండల కేంద్రంలో కేజీబీవీ విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిరంజీవి ఫ్యాన్స్ మండల అధ్యక్షులు పూల హుస్సేన్, ఉపాధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ అఖిల భారత చిరు యువత అధ్యక్షులు రవణం స్వామి నాయుడు సేవా స్ఫూర్తితోపలు సేవా కార్యక్రమాలు సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. సేవ కార్యక్రమాలు అందించడంలోనూ తృప్తి ఉందని భవిష్యత్తులోనూ మరిన్ని కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్ రెడ్డి, ఎండి నిషాక్, సిద్ధ పవన్ కుమార్, బషీర్, ఎల్లప్ప ఇతరులు పాల్గొన్నారు.

మండల ప్రశిక్షణ తరగతులు

దేవరకద్ర, మార్చి 27 ప్రభాతవార్త: దేవరకద్ర మున్సిపాలిటీ, కౌకుంట్ల, చిన్న చింతకుంట, ముసాపేట మండలాల వారికి మండల ప్రశిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు బిజెపి పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి వారి ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం 4 గం.ల నుండి ఆదివారం సాయంత్రం 6గం.ల వరకు జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి పార్టీ పాలమూరు ఎంపీ డీకే అరుణ, దోకూరు పవన్ కుమార్‌రెడ్డి వస్తున్నట్లు తెలిపారు. కార్యస్థలము డోకోర్ గేటు సమీపం దగ్గర ఉన్న తపోవన్ హై స్కూల్. ఇక్కడ చేరుకున్న వారు అందరూ కూడా శనివారం సాయంత్రం 4గం నుండి ఆదివారం సాయంత్రం 6గం.ల వరకు ఇక్కడే ఉండాలి బస ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిక్షణ తరగతులకు భూత్ అధ్యక్షులు, వివిధమోర్చా మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, మండల కమిటీ నాయకులు, మండల నాయకులు, జిల్లా నాయకులు, ప్రజాప్రతి నిధులు హాజరు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

కోయిలకొండ మార్చి 27,ప్రభాతవార్త: కోయిలకొండ మండలం లోని కొత్లాబాదు గ్రామానికి చెందిన బొంబాయి నారాయణ అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్య చికిత్సల నిమిత్తం సీఎం సహాయ నిధి నుంచి 34 వేల రూపాయల చెక్కును నారాయణ కుటుంబ సభ్యు లకు అందించారు. గ్రామంలో ఎవరికి ఎలాంటి ఆపద వచ్చినా ముందుండి ఆదుకుంటానని గ్రామ మాజీ ఎంపీటీసీ రాజిరెడ్డి బాధిత కుటుంబాలకు భరోసానిస్తూ ముందుకు సాగుతున్నారు. గతంలో గ్రామంలో ఎంతోమందికి సీఎం సహాయ నిధి చెక్కులను అందించి వారి కుటుంబాలకు అండగా నిలవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

15 రోజుల నుండి కనిపించని యువకుడు..

పోలీసులను ఆశ్రయించిన కుటుంబ సభ్యులు

నవాబుపేట, మార్చి 27 ప్రభాతవార్త: గత 15 రోజుల నుండి కనిపించకుండా పోయిన యువకుని అదృశ్యం అయిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని కొల్లూరు గ్రామానికి చెందిన బక్కని అంజయ్య (33) తండ్రి పెంటయ్య, మాదిగ వర్గానికి చెందిన యువకుడు. ఈనెల 8వ తారీకు నుండి కనిపించకుండా పోవడం జరిగింది. నేటికి కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో అతని ఫోన్ స్విచాఫ్ రావడంతో, అతని కుటుంబ సభ్యులు పోలీసులను ఆశ్రయించారు. అయితే వారి సొంత దాయాదులైన చిన్నాన్న వాళ్లతో భూ తగాదాలు ఉన్నాయని వారిపై అనుమానం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

అదృశ్యమైన యువకుడు బక్కని అంజయ్య (ఫైల్)

వినియోగంలోకి మినీ వాటర్ ట్యాంకు

మక్తల్ టౌన్, మార్చి27 ప్రభాతవార్త: మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని 3వ వార్డులోని మినీ వాటర్ ట్యాంకుల కుళా యిలు పనిచేయక ప్రజలు పడుతున్న ఇబ్బందులపై స్థానిక కౌన్సిలర్ కర్రెం మహేష్ తక్షణమే స్పందించి బాగు చేయించారు. వార్డు ప్రజలు తమ సమస్య ను విన్నవించగానే నేడు ఆయన స్వయంగా నీటి ట్యాంకులను పరిశీలించారు. వార్డు కౌన్సిలర్ సొంత నిధులతో వెంటనే పారిశుద్ధ్య సిబ్బంది తో ట్యాంకులకు పాత కుళాయిల స్థానంలో నూతన కుళాయిలను అమరింపజేశారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ కర్రెం మహేష్, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ అనిల్ గాయత్రి అనిల్, జుట్ల అంజప్ప, పొర్ల నరేందర్, కర్రెం రాము, బైనీ నరసింహ, విజయ్ ఇతరులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును బాగుచేయించిన కౌన్సిలర్

వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణ మహోత్సవం

- కన్నుల పండువగా ఎదుర్కోలు..కళ్యాణోత్సవాలు
- జనసంద్రంగా మారిన ఆలయాలు
- పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యేల దంపతులు...
- శ్రీసీతారాముల కళ్యాణ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యేలు

జీ.మధుసూదన్‌రెడ్డి, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

దేవరకద్ర,మార్చి27 ప్రభాతవార్త: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కౌకుంట్ల మండలం అంతా భక్తి పరవశంతో మునిగి పోయింది. మండలంలోని ప్రధాన ఆలయాల్లో శ్రీసీతారాముల కల్యాణోత్సవాలు ఘనంగా, వైభవంగా నిర్వహించగా వేలాది మంది భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు.ఆలయాలన్నీ ఉదయం నుంచే జనసంద్రంగా మారి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. అర్చకులు, వేదపండితులు శాస్త్రోక్తంగా శ్రీసీతారాముల వివాహ ఘట్టాలను నిర్వహిస్తూ, ప్రతిదశను భక్తులకు కళ్లకు కట్టినట్లు వివరించారు. మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలనడుమ కల్యాణతంతు సాగగాభక్తులు శ్రీరామ నామస్మరణతో ఆధ్యాత్మికభావనలో మునిగిపోయారు.కుటుంబ సమేతంగా వచ్చిన భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ ఆవరణలో మరియు శ్రీబాలాంజనేయస్వామి ఆలయంతో పాటు, వాడవాడలో సీతారాములకల్యాణోత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

అన్నదాతలు: శ్రీశ్రీ చెన్నకేశవ స్వామి ఆలయంలో సీతారాముల కళ్యాణం సందర్భంగా కౌకుంట్ల మండలానికి చెందిన మాజీ సర్పంచ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కౌకుంట్ల మండల కేంద్రంలోని బాలాంజనేయ స్వామి ఆలయంలో అన్నదాత క్రీ: శే:వనజమ్మగారి జ్ఞాపకార్థంగా రెడ్డిగారు వెంకటేశ్వర్‌రెడ్డి 50,000 రూపాయలు అన్నదానానికి అందజేశారు. సుధారాణి ,రవికుమార్ దేవరకద్ర (అర్డకిలో) ఆఫ్ కేజీ వెండి దేవుని కవచం చేయించుటకు బహుకరించారు.15000 శివ ప్రసాద్ ధనలక్ష్మి మహబూబ్‌నగర్ వారు బాలాంజనేయ స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమాలు చెన్నకేశవ స్వామి ఆలయ పూజారి నంది వెంకటేష్ మరియు బాలాంజనేయ స్వామి పూజారి కృష్ణమూర్తి అయ్యగారు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలతో కౌకుంట్ల ఆధ్యాత్మిక కాంతితో నిండిపోయింది. ఈకార్యక్రమంలో కౌకుంట్లసర్పంచ్ నరేష్‌కుమార్, రవీందర్‌రెడ్డి, భాస్కర్, గోపి, చెన్నకేశవ స్వామి భజన మండలి సభ్యులు, పోలీస్ వీరేష్, గ్రామ ప్రజలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

చిన్న రాజమూర్, కోయిల్‌సాగర్ గ్రామాలలో: శ్రీరామ చరితం మధురమని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్, కోయిల్ సాగర్ గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించిన శ్రీరామనవమి వేడుకల్లో ఎమ్మెల్యే దంపతులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆయన సతీమణి కవిత మధుసూదన్ రెడ్డి సీతారాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, సీతా రాముల వారికి పూజలు చేశారు. అర్చకులు అన్వేష చారి ముందుగా ఎమ్మెల్యే దంపతులను శాలువతోఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్య భద్దతకు ప్రతిరూపముని ఆయన తెలిపారు. శ్రీ సీతారాములు భారతీయ సంస్కృతికి ప్రతీకలయిన ఆదర్శ దంపతులని ఎమ్మెల్యే పేర్కొన్నారు శ్రీశ్రీసీతారాముల వారి కృపాకటాక్షాలు ప్రతి కుటుంబంపై ఉండాలని ఆకాంక్షిస్తూ, ప్రజలందరికీ శ్రీరామనవమి శుభా కాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో శ్యాంసుందర్ చారి, మండల పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి,చిన్నరాజమూర్ గ్రామ సర్పంచ్‌హనుమంతు, చిన్న రాజ మూర్ గ్రామ నాయకులు వెంకటేష్, భరత్ ,గోపాల్, ప్రేమ్ కుమార్, దేవరకద్ర నాయకులు అంజన్ కుమార్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఫారుక్ అలీ, గోవర్ధన్ రెడ్డి, ఉమ్మిగారి వెంకటేష్, బల్స్ పల్లి శంకర్, అర్చకులు రామాచారి, భీమాచారి, రాఘవేంద్ర చారి, కోయిల్ సాగర్ గ్రామ సర్పంచ్ సందప్ప, కోయిల్ సాగర్ గ్రామ ప్రజలు, రైతులు, యువకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

జీనుగురాల, బస్వాయిపల్లి, గ్రామాలలో: దేవరకద్ర మండల కేంద్రంలోని జీనుగురాల, బస్వాయిపల్లి, గ్రామాలలో శ్రీశ్రీశ్రీ ఆంజనేయస్వామి దేవాలయం, షిరిడి సాయి దేవాలయాలలో శుక్రవారం నిర్వహించిన సీతారాముల వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. సర్పంచ్ నాగమ్మ సాయిలు మాట్లాడుతూ జీనుగురాల గ్రామ ప్రజలందరికి శ్రీరామ నవమి పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. పూజలో కూర్చున్న జీనుగురాళ్ల సర్పంచ్ కే నాగమ్మ సాయిలు మరియు జగదీశ్వర్ రెడ్డి పద్మ దంపతులు. ఈ కార్యక్రమంలో జీనుగురాల ఉపసర్పంచ్ నరహరి, గ్రామ ప్రజలు మహిళలు రైతులు, బస్వాయిపల్లి సర్పంచ్ శివకుమార్, ఉప సర్పంచ్ గోవర్ధన్, మహిళలు పాల్గొన్నారు.

మక్తల్ టౌన్, మార్చి 27 ప్రభాతవార్త : మక్తల్ పట్టణంలోని శ్రీ పడమటి ఆంజనేయ స్వామి దేవాలయంలో వద్ద రామ్ లీలా మైదానంలో సీతా రాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త పి.ప్రాణేషాచార్య ఆధ్వర్యంలో ప్రాణేషాచారి గాయత్రి దంపతుల ఆధ్వర్యంలో విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య సీతారాముల కళ్యాణం జరిపించగా విద్వాన్ రాఘవేంద్ర ఆచార్య వేదమంత్రోచ్చారణల మధ్య కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మంత్రి వాకిటి శ్రీహరి భద్రాద్రి రాముడి కళ్యాణ సందర్శనార్థం అందుబాటులో లేకపోవడం వలన వారి సోదరుడు వాకిటి శేషగిరి రాధిక దంపతులు మంత్రి వాకిటి శ్రీహరి నివాసం నుండి బాజాబజంత్రీల మధ్య రామ్ లీలా మైదానానికి ఊరేగింపుగా పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు తీసుకువచ్చి అర్చకులకుఅందజేశారు. గవినోళ్ల బాలకృష్ణారెడ్డి దంపతులు ప్రత్యేకంగా వస్త్రాలు సమర్పించారు. దామోదర జువెల్లర్స్ యజమాని తాళం పల్లి రమేష్, కాత్త శ్రీనివాస్ గుప్తాస్వామివారికి ముత్యాల తలంబ్రాలను ఆనవాయితీగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి,మున్సిపల్ చైర్పర్సన్ వాకిటి మానస హన్మంతు, మార్కెట్ చైర్పర్సన్ జి. రాధాలక్ష్మారెడ్డి,మాజీ ఎంపీపీ బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య ,బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గవినోళ్ల బాలకృష్ణ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్ ,బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులుజుట్లచిన్న హనుమంతు, సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా ,వివిధ పార్టీల నాయకులు జి.గోపాల్ రెడ్డి, బి.రాజశేఖర్‌రెడ్డి,పికె.నర్సింహ,కావలితాయప్ప , దేవరింటి నరసింహారెడ్డి ,రాజాగౌడ్,కట్ట సురేష్ కుమార్ గుప్తా, అమరేందర్ రెడ్డి, బి.గణేష్ కుమార్, ఏ.రవికుమార్, కావలి శ్రీహరి,ఆలయ సిబ్బంది ఆరవింద చారి, తదితరులు పాల్గొన్నారు. శ్రీరామనవమి సీతారాముల కళ్యాణం సందర్భంగా స్థానిక సిఐ రామ్ లాల్,ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి, రేవతి ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

బిజినేపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: గంగారం సీతారామస్వామి ప్రధాన ఆలయంతో పాటు అన్ని గ్రామాల్లో రామాలయాల్లో సీతారాముల వారి కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.ఎర్రకుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన తండాలో రాత్లావత్ మాన్య నాయక్ దంపతుల ఆధ్వర్యంలో సీతారామ కళ్యాణ వేడుక ప్రత్యేక అలంకరణలతో అలంకరించిన కళ్యాణ వేదికలపై సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. గంగారం ఆలయంలో కూచుకుల్ల సుహాసన్ రెడ్డి, సర్పంచ్ ఉప్పన మోని లక్ష్మమ్మ ,మాజీ సర్పంచ్‌శేఖర్‌రెడ్డి, హరీష్‌రెడ్డి పాల్గొన్నారు.పాలెంలో సర్పంచ్ రామకృష్ణ, ఆలయ మాజీ చైర్మన్ జొన్న శేఖర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు.

గండీడ్ మార్చి 27, ప్రభాతవార్త: గండీడ్ మండల కేంద్రంలో శ్రీరామనవమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో అట్టహాసంగా జరిగాయి. భారతదేశం అంటేనే భిన్నత్వంలో ఏకత్వమని కులమతాలకు అతీతంగా అందరం కలిసిమెలిసి ఉండాలనే గొప్ప సందేశాన్ని స్థానిక సర్పంచ్ రాగ్యరీ భగవంతు రెడ్డిఅన్నారు. ఈ ఉత్సవాల్లో ముస్లిం సోదరులు సిరాజ్,అతహర్ హుస్సేన్లు, స్వచ్ఛందంగా పాల్గొని తమ సోదరభావాన్ని చాటుకున్నారు. మతం ఏదైనా మానవత్వం ఒక్కటేనని ఇలాంటి ఐక్యత సమాజానికి ఎంతో అవసరమని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివా స్‌రెడ్డి, గ్రామ యువకులు కేశవులు, శ్రీనివాస్, మోర హన్మంతు, జోగు కృష్ణ, కుమ్మరి శ్రీను,వార్డ్ మెంబర్ హస్నాబాద్ చెంద్రయ్య, నర్సింహ రెడ్డి, కుమ్మరి రాములు, గ్రామ ఉప సర్పంచ్ గుముడాల చెన్నయ్య పాల్గొన్నారు.

గద్వాల మార్చి 27, ప్రభాతవార్త : గద్వాల జిల్లా కేంద్రంలోని శ్రీ రాములోరి కళ్యానోత్సవంలో భాగంగా గద్వాల పట్టణంలో పలు దేవాలయంలో నది అగ్రహారంలో, అంజనేయం స్వామి దేవాలయం, బాల హనుమాన్ జంక్షన్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సీతా రామ కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...ప్రజలందరికీ శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు రాజీ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు పటేల్ ప్రభాకర్‌రెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు రాజశేఖర్, మున్సిపల్ వైస్ చైర్మెన్ శంకర్, కౌన్సిలర్స్ వేదవతి వెంకటేశ్వర రెడ్డి, చంద్రశేఖర్, మాజీ, కౌన్సిలర్స్ మురళి , తుమ్మలనర్సింహులు ,నాయకులు చంద్రశేఖర్ కురుమన్న, వంట భాస్కర్ సుదర్శన్, గంజిపేట మధు, అంజనేయులు, శ్రీధర్, బీచుపల్లి, గీత రెడ్డి, రెహమాన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కెటిదొడ్డిమార్చి 27,ప్రభాతవార్త: శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సీతారాముల ఆశీస్సులను పొందడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవ సాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడురాజశేఖర్, సర్పంచ్,ఉపసర్పంచ్,మాజీ కౌన్సిలర్ , నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్,ఉరుకుందు, యుగంధర్ ఆంజనేయులు ,గోపి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట, మార్చి27 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లాలో శ్రీరామనవమి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా వినీత్ ఉదయం పల్లా హనుమాన్ దేవాల యాన్ని సందర్శించి, హిందూ మత పెద్దలు, యువకులతో కలిసి శ్రీఆంజ నేయ స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీరాముని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, సమాజంలో మంచిని స్వీకరించి పంచుకోవాలని సూచించారు. శ్రీ రామచంద్రుడి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరుతూ జిల్లా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాలో పండుగలు శాంతియుతంగా జరగాలని,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐలు శివ శంకర్, నాగార్జున, ఎస్ఐ వెంకటేశ్వర్లు, మార్కెట్ చైర్మన్ రాంపురం శివారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల రాఘవేందర్ రెడ్డి మాజీ ఎంపీపీఅమ్మ కోలా శ్రీనివాస్ �ండ్డి, కౌన్సిలర్లు,వివిధ రాజకీయ పార్టీల నాయకులు, వీఎచ్‌పీ,బజరంగ్ దళ్ సభ్యులు పాల్గొన్నారు. అలాగే పేట పరిధిలోని అప్పిరెడ్డిపల్లి గ్రామంలోని రామ్ దేవుని గుట్టపై నిర్వహించిన సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ఎస్పీ డా.వినీత్ తమ దంపతులు పాల్గొన్నారు.

భూత్పూర్,మార్చి 27,ప్రభాతవార్త : శ్రీరామ నవమిని పురస్కరించుకని శుక్రవారం ఊరూరా సీతా రాములోరి కల్యాణోత్సవాలు కన్నుల పండువ గా నిర్వహించారు.ఈ కల్యాణోత్సవాలలో ఎమ్మెల్యే జీఎంఆర్,మాజీ ఎమ్మెల్యే ఆలతో పాటు పలువురు స్థానిక నేతలు,భక్త,భజన సమాజ కమిటీలు,మహిళా సంఘాల సభ్యులు శ్రీసీతారాముల కల్యాణాలు ఘనంగా నిర్వహించారు.భూత్పూర్ పట్టణంలో శ్రీరామాంజనేయ ఆలయం,శ్రీసంజీవరాయ ఆలయాలలో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మున్సిపాలిటీ పరిధిలోని రెండోవార్డు శేర్పల్లిలో వార్డు కౌన్సిలర్ నిమ్మల అన్నపూర్ణ ఆధ్వర్యంలో రాములోరి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముడావత్ బాలకోటి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు ముడావత్ మాధురి,కెండ్యాల పద్మ,చంద్రకళ,లత సూరన్నగారి,కెండ్యాల శ్రీనివాసులుతో పాటు నాయకులు కెండ్యాల నరేందర్,కెండ్యాల రాజేష్‌కుమార్,కెండ్యాల మచ్చందర్,కోరె పవన్, శ్రీదేవి,పవన్‌కుమార్,ఆఫ్రోజ్‌లు పాల్గొన్నారు.

భూత్పూర్ మండలంలోని పాతమొల్గర,పోతులమడుగు గ్రామాల్లో నిర్వహించిన సీతారాముల కల్యాణోత్సవాలకు దేవరకద్ర ఎమ్మెల్యే గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్)ఆయన సతీమణి కవితా మధుసూధన్‌రెడ్డిలతో పాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి,పోతులమడుగు సర్పంచి ఆనంద్‌రెడ్డి, మాజీ సర్పంచి హరియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.భూత్పూర్ మండలంలోని అన్నాసాగర్‌లోని నూతనంగా నిర్మించిన శ్రీసీతారా మాంజనేయ అమ్మవారి ఆలయంలో నిర్వహించిన శ్రీరామనవమి వేడుకలు,సీతారాములు కల్యాణంలో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వ ర్‌రెడ్డి,ఆయన సతీమణి మంజుల దంపతులు పాల్గొన్నారు.ఈ

స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించడానికి వస్తున్న ఎమ్మెల్యే దంపతులు

కార్యక్రమంలో గ్రామ సర్పంచి ఆల శ్రీకాంత్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భూత్పూర్ పట్టణ కేంద్రంలోని రెండు ఆలయాల్లో నిర్వహించిన రాములోరి కల్యాణాలను తిలకించేందుకు భక్తులు ముఖ్యంగా మహిళలు విశేషంగా హాజరై కల్యాణోత్సవాలను తిలకించారు.ఈ కార్యక్రమంలో భజన కమిటీ సభ్యులు సత్తూర్ కృష్ణయ్యగౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,జబారు పరుశురాం,గడ్డం శ్రీనివాసులు,విజయ్,లక్ష్మణ్‌రావు,గొడుగు మూర్తి,గొడుగు శివశంకర్,తోక నరేందర్‌గౌడ్,వడ్ల బాలకృష్ణ దంపతులు,కడపనారాయణ దంపతులు తదితరులు హాజరై రాములోరి కల్యాణాలను తిలకించారు.

తెలకపల్లి, మార్చి 27 ప్రభాతవార్త: తెలకపల్లి మండలం గౌరెడ్డిపల్లి గ్రామంలో శుక్రవారం శ్రీరామనవమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక రామాలయంలో సీతారాముల కల్యాణం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చెన్‌రెడ్డి వెంకట్ రెడ్డి,గ్రామసర్పంచ్ శిరీష, కృష్ణయ్యసాగర్,మర్యాద కృష్ణారెడ్డి, మాడుగులఅచ్యుతారెడ్డి, మర్యాదసుకుమార్‌రెడ్డి,చెన్‌రెడ్డికృష్ణారెడ్డి పాల్గొన్నారు.

చిన్నచింతకుంట, మార్చి 27 ప్రభాతవార్త: శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవం గ్రామ గ్రామాన కన్నుల పండుగగా జరిగింది. శుక్రవారం శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలలోని స్థానిక ఆలయాలలో శ్రీ సీతారామని కళ్యాణాన్ని వేద పండితులు శాస్త్రోక్తంగా జరిపించారు. శ్రీ సీతారాముల ఉత్సవ విగ్రహాలను అందంగా అలంకరించిన పచ్చని తోరణంలో ఉంచి అర్చకులు శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కళ్యాణం.. కమనీయం అనే రీతిలో జరిపించారు. మహిళా భక్తులు సీతారాములకు వడి నింపుట కార్యక్రమాన్ని నిర్వహించారు. బాలల హక్కుల పరిరక్షణ చైర్మన్ సీతా దయాకర్ రెడ్డి ముత్యాల తలంబ్రాలను అందజేశారు. నేటి యువతకు శ్రీరాముని జీవితం ఆదర్శనీయమని మాజీ జడ్పీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామివారి కల్యాణాన్ని కనులార వీక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మానస దశరథ్, మహిళా భక్తులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ధన్వాడ, మార్చి 27 ప్రభాతవార్త : ధన్వాడ మండలంలోని మందిపల్లి గ్రామంలో శ్రీరామనవమి పురస్కరించుకొని రామాలయం దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పుస్తే, మెట్టెలను వెంకట్ రెడ్డి దంపతులు, సర్పంచ్ సురేందర్ రెడ్డి, గ్రామ ప్రజలతో కలిసిభాజా భజంత్రీల నడుమ ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లారు.అనంతరం వేదమంత్రాల మధ్యసీతారాముల కళ్యాణ ఘట్టాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ ఉత్సవం ద్వారా మందిపల్లి గ్రామంలోభక్తిభావం, ఐక్యత ప్రతిబింబించిందని గ్రామ పెద్దలు తెలిపారు.

వనపర్తి రూరల్, మార్చి 27,ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలోని నాగవరంలో జిఆర్ ఫౌండేషన్ అధినేత జి రఘు, 11వ వార్డు కౌన్సిలర్ జి.స్వాతి హరిబాబు ఆధ్వర్యంలో శివ రామాలయం దేవాలయంలో సీతారాముల కళ్యాణం ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు చేపట్టారు. ప్రతి సంవత్సరం జిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు జిఆర్ ఫౌండేషన్ అధినేత జి రఘు, జి హరిబాబు తెలిపారు. శ్రీ రామనవమి పండుగ సందర్భంగా భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

నర్వ, మార్చి 27 ప్రభాతవార్త : నర్వ మండల వ్యాప్తంగా ప్రజలు శుక్రవారం శ్రీరామనవమి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. సీతా రాముల కల్యాణం సందర్భంగా శుక్రవారం పెద్ద ఎత్తున సీతారాముల ఊరేగింపు నిర్వహించారు. నర్వ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోనిరాయికోడ్, లంకాల, యాంకీ, రాంపూర్, పెద్ద కడ్మూర్, కల్వాల్ తదితర గ్రామాల్లోని ఆలయాల్లో చలువ పందిర్లు వేసి సీతారాముల కల్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. పలు ఆలయాలకు భక్తులు పోటెత్తారు. వేదపండితుల మంత్రోచ్చరణాల మధ్య జరిగిన స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు జనం పెద్ద ఎత్తున తరలి వచ్చారు.అనంతరం ఆలయాల కమిటీలు,ఆయా సంఘాల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

అయిజ మార్చి 27, ప్రభాతవార్త: మండల పరిధిలోని ఆయా గ్రామాలలో శుక్రవారం శ్రీ సీతారాముల కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని చిన్న తాండ్రపాడు, నవరోజ్ క్యాంపు, ఉప్పల క్యాంపు,తదితర గ్రామాలతోపాటు పట్టణంలోనివలు కాలనీలో వైభవంగా శ్రీశ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని శివ ఆంజనేయ దేవాలయం ఆవరణలో సీతారాముల కళ్యాణం,అభయ ఆంజనేయ స్వామి దేవాల యం సమీపంలో, కొత్త బస్టాండ్ సమీపంలో వెలసిన ఆంజనేయస్వామి దేవాలయ సమీపంలో పట్టణవాసులు సీతారాముల కళ్యాణోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో తిలకించి శ్రీరామ జయరామ అను నినాదాలతో అద్భుతంగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. కళ్యాణ మహోత్స వంలో మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ ఆయా వార్డుల కౌన్సిలర్లు లతోపాటు కాంగ్రెస్ బిజెపి బిఆర్ఎస్ నాయకులతోపాటు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్, మార్చి 27 ప్రభాతవార్త: శ్రీరంగాపూర్ మండలంలోని పలు గ్రామాలలో సీతారాముల వారి కళ్యాణం ఘనంగా నిర్వహించడం జరిగింది.కంబాలాపురం గ్రామంలో సీతారాముల వారి కళ్యాణం మహోత్సవంలో భక్తులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. భోజనకార్యక్రమాన్ని నిర్వహించి సాయంకాలం గ్రామంలో శోభయాత్రను నిర్వహించి భక్తులు భజన కీర్తనలతో నిర్వహించడం జరిగింది. గ్రామ సర్పంచి విజయ్‌కుమార్‌రెడ్డి, పాలాది చింతయ్య, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, భక్తులు యువకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బాలాంజనేయ స్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణం

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్ దంపతులు

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి



శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల దంపతులు

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ డా.వినీత్ దంపతులు

పట్టు వస్త్రాలతో మంత్రి సోదరుడు వాకిటి శేషగిరి దంపతులు

శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

హిందూ ముస్లిం సోదరుల మధ్య శ్రీరామనవమి ఉత్సవాలు

పుస్తె, మెట్టెలను ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం



శ్రీసీతారాముల కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు



శ్రీసీతారాముల కళ్యాణంలో ఒడిబియ్యం పోస్తున్న మహిళలు



శ్రీసీతారాముల కళ్యాణం నిర్వహిస్తున్న భక్తులు



శేర్పల్లిలో శ్రీసీతారాముల కళ్యాణానికి ఎదుర్కోలు నిర్వహిస్తున్న కౌన్సిలర్ నిమ్మల అన్నపూర్ణ ,ఇతర మహిళలు